పెండ్లిలోనూ ఆల ఓటమి దిగులే..

◆ మాజీ ఎమ్మెల్యే ఆలను పట్టుకొని రోధించిన వరుడు

మాజీ ఎమ్మెల్యే ఆలను పట్టుకొని రోధిస్తున్న పెళ్లికొడుకు రవివర్ధన్

భూత్పూర్, డిసెంబర్7: పెళ్లంటే ఎవ్వరికైనా పట్టలేని ఆనందం సంతోషం కలిగిస్తుంది. కానీ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలు కావడం బీఆర్ఎస్ కార్యకర్తలకు తీవ్ర మనో వేదనను కలిగిస్తుంది. పట్టణ కేంద్రంలోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో మూసాపేట మండలంలోని దాసరిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రవివర్ధన్ పెండ్లి జరిగింది. పెళ్లయ్యాక పెళ్లి కొడుకు స్వయంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి ఫోన్‌చేసి అన్నా నా పెండ్లికి ఇంకా రాలేదని అడగడంతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంటనే వచ్చారు. పెండ్లి మండపంలోకి ఆల వచ్చిన వెంటనే వరుడు తీవ్ర ఆవేదనతో విలపించారు. ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సైతం దుఃఖించి వధూవరులతో కలిసిని భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

◆ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర, డిసెంబర్ 7: మండలంలోని అడవిఅజిల్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి మహబూబ్‌అలీ పదిరోజుల కిందట రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. జిల్లా కేంద్రంలోని నేహ సన్ షైన్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం దవాఖానకు వెళ్లి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీపీ రమాదేవి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 7: జిల్లా నుంచి హజ్‌యాత్రకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా హజ్‌సొసైటీ అధ్యక్షుడు మహమూద్‌అలీ అన్నారు. గురువారం ఆ సంఘం కార్యాలయంలో 2024– హజ్ దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించారు. ఈనెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్ హజ్ యాత్ర వెళ్లేందుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తిగలవారు సంఘం కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి మెరాజుద్దీన్, చీఫ్ ప్యాట్రన్ అబ్దుల్‌రఫూఫ్, సత్తార్, అహ్మద్‌పటేల్, మహ్మద్‌రఫీక్, అయూబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌కాంప్లెక్స్ కమిటీ అధ్యక్ష పదవికి రాజీనామా

వక్ఫ్‌కాంప్లెక్స్ కమిటీ అధ్యక్ష పదవికి మహబూబ్‌అలీ రాజీనమా చేశారు. గురువారం వక్ఫ్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి మహ్మద్‌రియాజ్‌కు రాజీనామా పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

నవాబ్‌పేట, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని కేజీవీబీ విద్యార్థినులు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, పీఈటీ అర్చన తెలిపారు. ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు మంచిర్యాల జిల్లాలో జరిగే ఎస్‌జీఎఫ్ అండర్ పోటీలు హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. 8వ తరగతికి చెందిన కావ్య, సావిత్రి, వర్షిణి ఎంపికైనట్లు వివరించారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మూసాపేట, డిసెంబర్ 7: మండలంలోని జానంపేట జాతీయ రహదారిపై బైక్ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకా రం.. మండలంలోని వేములకు చెందిన కుర్వ వెంకటయ్య గ్రామం నుంచి జానంపేట వైపు టీవీఎస్‌పై వెళ్తున్నాడు. మార్గమధ్యంలో ఎదురుగా వచ్చిన పల్సర్ బైక్ వేగంగా వచ్చి ఢీ కొట్టినట్లు తెలిపారు. దీంతో తప్పెట వెంకటయ్యకు బలమైన గాయాలై అక్కడికక్కడే అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు ఎల్‌అండ్‌టీ అంబులెన్స్‌లో జిల్లా దవాఖానకు తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

కారు బోల్తా: నలుగురికి గాయాలు

మూసాపేట, డిసెంబర్ 7: కారు బోల్తాపడిన ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు కాగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మండ్ల రాకేశ్, సందీప్, వికాస్, దాసరిపల్లికి చెందిన హరీశ్, కృష్ణ తుంకినిపూర్ నుంచి మూసాపేటకు కారులో వస్తున్నారు. జాతీయ రహదారి సమీపానికి రాగానే కారు అదుపు తప్పి పల్టీలు కొడుతూ బోల్తాపడింది. కారులో ఉన్న క్షత(గ్రాతులను స్థానికులు బయటకు తీసి జిల్లాదవాఖానకు తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపినట్లు తెలిపారు.

సైనికులకుటుం బాలకు సహకరించాలి

◆ కలెక్టర్ జి. రవినాయక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 7: దేశ రక్షణకు జీవితాలను సైతం త్యాగం చేసిన సైనికులకు వారి కుటుంబాలకు సహకారం అందించడం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ రవినాయక్ అన్నారు. భారత సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన చాంబర్‌లో ప్రాంతీయ సైనిక సంక్షేమ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సాయుధ దళాల పతాక దినోత్సవ సహాయ కార్యక్రమాన్ని తనవంతు సహాయంగా ఎన్‌సీసీ కేడెట్లకు హుండీలో ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశ రక్షణలో ప్రాణాలను ఫణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్న మన సైనికుల కృషి మరువలేనిదన్నారు. దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాల సహాయార్థం ప్రతి సంవత్సరం డిసెంబర్ 7వ తేదీన భారత సాయుధ దళాల పతాక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా ప్రతిఒక్కరూ సైనిక కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమం నిర్వహించడం జరగుతుందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాలుపంచుకోవడం తనకు ఎంతో సంతోషం కల్గించిందన్నారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సులేమాన్, జూనియర్ అసిస్టెంట్ గంగాధర్, టైపిస్టు శ్రీధర్, మాజీ సైనిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, బాలరాజు, లయన్ వరప్రసాద్ పాల్గొన్నారు.

ఎన్‌సీసీ కేడేట్ల హుండీలో ఆర్థికసాయం అందజేస్తున్న కలెక్టర్ రవి నాయక్

వేధింపులనుఅరి కట్టేందుకు ప్రత్యేక నిఘూక మిటీలు

◆ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ

జడ్చర్లటౌన్, డిసెంబర్ 7: లైగింక వేధింపులకు గురవుతున్న బాధితులు నేరుగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ అన్నారు. గురువారం జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ''లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడారు. లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రతి కళాశాలలో ప్రత్యేక నిఘూ కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులు సంబంధిత కమిటీలకు ఫిర్యాదు చేసే సదుపాయాన్ని కల్పించినట్లు చెప్పారు. అలాగే పోక్సోయాక్ట్‌నుద్దేశించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాధితులు నిర్భయంగా ముందుకొచ్చి సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేస్తే లైంగిక వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఫిర్యాదు చేసే వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందన్నారు. సమాజంలో మహిళలను ధైర్యంగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ ప్రోగ్రాం అధికారులు నందకిశోర్, సదాశివయ్య, సుభాషిణి, రమాదేవి, ఐసీసీ కన్వీనర్ మంజుల, అధ్యాపకులు నర్సింహారావు, నీరజ, విజయ్‌కుమార్, బీరయ్య, విజయలక్ష్మి, సిబ్బంది రవి, శ్రీనివాస్, చిన్నమ్మ, మణెమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పీయ చిన్నమ్మ

అమెజాన్‌వెబ్ డెవ లప్‌మెంట్‌కో ర్సుపైఅ వగాహన

పాలమూరు, డిసెంబర్7: స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం మ్యూజిక్ బస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల పీజీ మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు అమెజాన్ వెబ్ డెవ లప్‌మెంట్ కోర్సు గురించి అవగాహన కల్పించారు. కార్యక్ర

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ పద్మావతి

మంలో ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ పద్మావతి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈనెల 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మ్యూజిక్ బస్ ఫౌండేషన్ సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ షరీఫ్ మాట్లాడుతూ.. పాలమూరు జిల్లాలోనే మొదటిసారిగా ఎంవీఎస్ కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం చాలా సంతోషకరమన్నారు. ఈ కోర్సులో జాయిన్ అయిన విద్యార్థులకు టెక్నికల్, కమ్యూనికేషన్, లైఫ్, ఇంటర్వ్యూస్కిల్స్‌ను అనుభవజ్ఞులైన శిక్షకులతో ఓరియంటేషన్ ఇవ్వడుతుందన్నారు.ఈ కోర్సు పూర్తైన వెంటనే ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగ మేళా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ అధికారి రంగసూర్యనారాయణ, టీఎస్‌కేసీకో ఆర్డినేటర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటు వస్తే సీపీఆర్ చేయాలి

◆ జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ జీవన్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, నవంబర్ 7: ఎవరికైనా గుండెపోటు వస్తే వెంటనే చాతీపై సీపీఆర్ మొదలు పెట్టి వారి ప్రాణాలు కాపాడవచ్చని ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ జీవన్ అన్నారు. గురువారం మహబూబ్‌నగర్ దవాఖానలోని సమావేశ మందిరంలో వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమంలో భాగంగా గుండె పోటుతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారికి సీపీఆర్ చేసే 8 అంశాల ప్రక్రియను వివరించారు. అనంతరం ప్రోగ్రాం నోడల్ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ అమరావతి సందేహాలపై స్పష్టతనిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్లు నజ్మా, వంశీకృష్ణ, అలీఖాన్, ఆర్ఎంవోలు, హౌస్ సర్జన్స్, సీహెచ్‌వో నర్సింగ్, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 7: అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన అనిత అనారోగ్యానికి గురై దవాఖానలో చికిత్స చేయించుకున్నారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గతంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆల వెకంటేశ్వర్‌రెడ్డి సీఎం సహాయనిధికి రేఫర్ చేశారు. అందుకు వారికి రూ.20వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును బీఆర్ఎస్ నాయకులు భర్త రమేశ్‌గౌడ్‌కు అందజేశారు. కార్యక్రమంలో తిమాయిపల్లి సర్పంచ్ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు రాజునాయక్, శ్రీనివాసులుగౌడ్, కొండన్న, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

పీయూ ఇంటిగ్రేడ్ కెమిస్ట్రీ విద్యార్థికి అభినందన

పాలమూరు, డిసెంబర్ 7: రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, లండన్ వాళ్లు జాతీయస్థాయిలో ఆన్‌లోన్‌లో పోస్టర్ ప్రజెంటేషన్ నాన్ మెటీరియల్స్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అప్లికేషన్స్‌పై బహుమతి సాధించిన ఇంటిగ్రేడ్ కెమిస్ట్రీ విద్యార్థి బాలకృష్ణను పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో బహుమతి రావడం గొప్ప విషయమని, పరిశోధనా ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు అందాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి శ్రీధర్‌రెడ్డి, రామ్మోహన్, సిద్ధరామగౌడ్, ఆయేషాహష్మి, పీఆర్‌వో రవికుమార్ అభినందనలు తెలిపారు.

తాసీల్దార్‌కు సన్మానం

జడ్చర్ల, డిసెంబర్ 7: జడ్చర్ల తాసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సత్యనారాయణరెడ్డిని మండలంలోని దేవునిగుట్టతండా సర్పంచ్ రాములు నాయక్, తండావాసులు గురువారం సన్మానించారు. ఇటీవల వనపర్తి జిల్లా నుంచి బదిలీపై జడ్చర్లకు వచ్చిన సందర్భంగా తాసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తండావాసులు బాబూనాయక్, వెంకటేశ్‌నాయక్, రమేశ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన

బాలానగర్, డిసెంబర్ 7: రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ బాబూరావు అన్నారు. గురువారం మండలంలోని చిన్నరేవల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అలాగే అరోగ్య ఉపకేంద్రం, నర్సరీ, జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించారు. అలాగే గుండేడ్‌లోని నర్సరీ పనులను పరిశీలించారు. అదేవిధంగా మొదంపల్లి, ఏడుగుట్లతండాలో నర్సరీ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణారావు, కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మార్కెట్ కమిటికీ రాజీనామా

మిడ్జిల్, డిసెంబర్ 7: జడ్చర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేములకు చెందిన వీరారెడ్డి తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. గురువారం జడ్చర్ల లోని మార్కెట్ కమిటీలో రాజీనామా లేఖను అధికారులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం బాధ కలిగించిందని, దానికి బాధ్యత వ్యహిస్తూ రాజీనామా చేసినట్లు తెలిపారు.

ఆర్థిక ప్రణాళికపై అవగాహన

పాలమూరు, డిసెంబర్7: స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్యాకల్టీ ఫోరం, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత ఆర్థిక ప్రణాళిక అంశంపై ఒక్కరోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్స్ మేనేజర్ జహంగీర్ మాట్లాడుతూ భవిష్యత్ ప్రణాళిక ప్రాముఖ్యతలు, చిన్న చిన్న మొత్తాలతో పొదుపును ప్రారంభించినట్లైతే కాల గమనంలో సమృద్ధికరమైన ఆర్థిక స్థితిగతులను చేరుకోవడం సులభమని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ హాజరై మాట్లాడుతూ.. ప్రతిఒక్క ఉద్యోగి జీవిత బీమాతో పాటు పెట్టుబడి దృక్పథంతో నిధులను వినియోగించుకోవాలన్నారు. అదేవిధంగా వక్తగా విచ్చేసిన ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్స్ సలహాదారుడు విజయ్ సూచనలు, తేడాలను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గంగాధర్, కామర్స్ విభాధిపతి నాగలక్ష్మి, ఫ్యాకల్టీ ఫోరం కన్వీనర్ రాజవర్ధన్‌రెడ్డి, కామర్స్ అధ్యాపకులు వాసంతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిత గ్రంథం ఆవిష్కరణ

పాలమూరు, డిసెంబర్ 7: మహబూబ్‌నగర్‌కు చెందిన మఠం ప్రభులింగశాస్త్రి ఇంగ్లిష్‌లో రచించిన 136 కవితల గ్రంథాన్ని కర్ణాటకలోని తుముకూర్‌లో సిద్ధలింగ మఠ మహాస్వామి గురువారం ఆవిష్కరించారు. తుముకూరు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ వెంకటేశ్వర్లు కవిపరిచయం చేయగా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ పరమశివయ్య గ్రంథ సమీక్ష చేశారు. అనంతరం కవి ఆధ్యాత్మిక అధ్యయనాన్ని వివరించారు. అనంతరం ప్రభులింగశాస్త్రిని పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.